# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :294 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 04-02-2025 | పేజీలు:4 వెల: 2.00


## 'ఆప్' పాలనపై ఏపీ సీఎం విమర్శలు

న్యూఢిల్లీ,ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కామ్ నుంచి మౌలిక వసతుల కల్పన వరకు అన్ని అంశాల్లో ఆప్ ప్రభుత్వ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన అన్నారు.ముఖ్యంగా లిక్కర్ స్కామ్‌ను దేశ చరిత్రలోనే అతి దారుణమైన కుంభకోణంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆప్ పాలన వైఫల్యాలను చంద్రబాబు నాయుడు ఢిల్లీ ప్రజలకు కొన్ని ముఖ్యమైన అంశాలను గుర్తుచేశారు. ఆసుపత్రుల నిర్వహణ, తాగునీరు సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, పట్టణ మౌలిక వసతుల కల్పనలో ఆప్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ ప్రజలు ఆప్ ప్రభుత్వ వైఫల్యాలపై ఆలోచించాలని సూచించారు. భవిష్యత్ అభివృద్ధికి ఢిల్లీకి డబుల్ ఇంజన్ సర్కారు అవసరమని, మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వమే సరైన మార్గం అని చెప్పారు.అంతేకాకుండా, "కమ్యూనిజం ఈజ్ ఓవర్, ఓన్లీ టూరిజం ఈజ్ ఎసెన్షయల్" అని ఎప్పుడో చెప్పిన మాటలు ఇప్పుడు మరింత స్పష్టమయ్యాయని అన్నారు.

## ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి3: ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్ మారబోతోందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా భారత్ మారనుందని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికతలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. బీజేపీ, ఎన్డీఏకు ఎందుకు ఓట్లు వేయాలో చెప్పడానికి ఢిల్లీ వచ్చానని అన్నారు. ఢిల్లీ చూసిన ప్పుడు అందరిలో ఒక అభిప్రాయం వస్తుందని.. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం, రాజకీయం కాలుష్యం ఆరోగ్యానికి హానీకరమన్నారు. ఢిల్లీలో కలుషితమైన నీరు ఉందని.. యమున కలుషితం అయిపోయింద న్నారు. వికసిత భారత్ రియాలిటీ అని చెప్పుకొచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మారుమోగుతోందని తెలిపారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించబోతోందని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారని తెలిపారు. పవర్, ఇన్సూరెన్స్, మైనింగ్ సహా పలు రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని. పలు రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఏపీలోనే తొలిసారి విద్యుత్ రంగం సంస్కరణలు తీసువచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బడ్జెట్ సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేస్తుందని.. అన్నదాత, యువత, మహిళలు ఈ బడ్జెట్ ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఇప్పటికే దేశ జనాభా లో 50శాతం కంటే ఎక్కువ ఆధారపడి ఉన్నారన్నారు. దీనిపై ఫోకస్ పెంచడం ద్వారా భారత్ ఫుడ్ సప్లయ్ చైన్‌లో గ్లోబల్ లీడర్ అవుతుందన్నారు. ఈరోజుల్లో వర్క్ ఫ్రమ్ హోం సాధారణం అయిపోయిందని.. ఇంట్లో కూర్చుని మరోవైపు వ్యవసాయం పర్యవేక్షించుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ బ్జడెట్ ద్వారా మరింత ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చారని.. సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు లేకుండా స్వయం సమృద్ధి కుటుంబ స్థాయిలో సాధ్యపడుతుందన్నారు. 'చాలా కాలం క్రితం ఒక మాట చెప్పా.. కమ్యూనిజం అయిపోయింది.. ఇప్పుడు టూరిజం మాత్రమే మిగిలి ఉంది అని. ఇప్పుడు అదే జరిగింది. చైనాలో కూడా అనుసరిస్తున్న విధానం కమ్యూనిజం కాదు. సరైన నాయకత్వంలో సరైన దిశలో దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న ఢిల్లీ, పంజాబ్‌లో రెండూ ఫెయల్యూర్ మోడల్స్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో డ్రైనేజీ వాటర్, డ్రింకింగ్ వాటర్ కలిసిపోతున్నాయన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించాలని అనుకున్నారని.. కానీ ఢిల్లీలో ఆ పథకాన్ని అమలు చేయలేదని.. అలా చేస్తే క్రెడిట్ మోడీకే వెళుతుందని చేయలేదని అన్నారు. స్వచ్ఛ భారత్ కూడా అమలు చేయలేదని.. ఢిల్లీలో ఎక్కడ చూసినా దుర్గంధమే... చెత్తాచెదారమే అని విమర్శించారు. ఢిల్లీలో కొత్త మౌలిక వసతులు ఏవైనా కల్పించారా? ఎప్పుడో కట్టినవే తప్ప కొత్త ప్రాజెక్ట్స్ ఏమీ లేవన్నారు. ఎవరైనా ఢిల్లీకి ఉపాధి అవకాశాల కోసం వస్తారని... కానీ ఇప్పుడు అందరూ ఢిల్లీ విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దావోస్‌లో అందరూ ఇండియా గురించి మాట్లాడుతున్నారన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్టానికి ఆక్సిజన్ ఇచ్చారని.. రాష్ట్ర అభివృద్ధికి ఇంకా కష్టపడాలని అన్నారు. గత పాలనతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని వ్యాఖ్యలు చేశారు. బ్జడెట్‌లో రాష్టానికి కొంత ప్రయారిటీ ఇచ్చారన్నారు. బ్జడెట్‌లో ఏం ఇచ్చారని కొందరు అంటున్నారని.... మన పేరు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 16 వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చర్చిస్తానని.. లోటు బ్జడెట్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని షహదారా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న చంద్రబాబు... షహదారా ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ఈరోజు ఏపీకి రానున్నారు సీఎం. నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు ఢిల్లీ నుంచి ఏపీ సచివాలయానికి చంద్రబాబు రానున్నారు. ఆర్టీజీతో పాటు ప్రభుత్వ పథకాల, కార్యక్రమాల అమలుపై ఫీడ్ బ్యాక్‌పై సమీక్ష చేయనున్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత..సుప్రీంకోర్టుకు కేటీఆర్

హైదరాబాద్,: తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు.

ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది.



బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని క్వశ్చన్ చేసింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కొని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది. పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావుపై అనర్హత వేటు వేయాలని.. పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే.

## బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో బిల్లు పెట్టాలి



పెద్దపల్లి: బీసీ కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసన సభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లీంలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు.2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెప్పారు. 2014లో నాటి సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 1.03 కోట్ల ఇండ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని వెల్లడించారు. అప్పుడు నాలుగేండ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇండ్లు, పెరిగాయి. 2014-2024 వరకు పదేండ్లలో ఎన్ని ఇండ్లు, ఎంత జనాభా పెరిగి ఉండాలన్నారు. ఎన్ని కుటుంబాలు పెరగాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని, రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు అని చెబుతున్నదని తెలిపారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరమని చెప్పారు. ఇది ఎంతవరకు సబబని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్ణాటకలో చేసిందని విమర్శించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నదని చెప్పారు. సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కువ అని తేలిందని, ఇప్పుడు చాలా ఎక్కువగా కనిపిస్తున్నదని వెల్లడించారు. దీని వెనుకున్న మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా అని ప్రశ్నించారు. సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారని, ఆ సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు.తెలంగాణ జాగృతి, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఉద్యమాల వల్ల బీసీ జనాభా వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేసిందన్నారు. దీన్ని ప్రజాస్వామికవాదులంతా స్వాగతించాలని చెప్పారు. తెలంగాణ జాగృతి ఉద్యమాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారానే కులగణన జరగాలని కోరినా ప్రభుత్వం ప్లానింగ్ శాఖ చేత సర్వే చేయించిందని విమర్శించారు. సర్వే సరిగ్గా జరలేదని ప్రతి ఒక్కరి మనసుల్లో ఉందని చెప్పారు. తమ ఇండ్లకు సర్వే కోసం రాలేదని ప్రతీ గ్రామంలో చాలా మంది అంటున్నారని వెల్లడించారు. సర్వే సరిగ్గా జరగకపోతే డేటా వాస్తవమైనదా కాదా అన్న అనుమానాలు కలుగుతున్నాయని వెల్లడించారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సర్వే డేటాను సమీక్షకు పెట్టాలని డిమాండ్ చేశారు. 3.5 కోట్ల సర్వే పత్రాలను ప్రజల స్క్రూటినికీ అందుబాటులోకి పెట్టాలని, స్క్రూటినీకి 15 రోజుల సమయం ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో దీనిపై కేవలం స్వల్పకాలిక చర్చ పెడుతామని ప్రభుత్వం చెప్పడం బాధాకరమని చెప్పారు. బీసీలంటే అంత చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. చిన్న చర్చ పెట్టి ఏం లాభం చేస్తారని నిలదీశారు. బీసీ అంశాలు, ఎస్సీ వర్గీకరణ అంశంలో రాజకీయాలు తగదన్నారు.

## కుంభమేళా తొక్కిసలాట ఘటనపైచర్చించాలి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3: కుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను పార్లమెంట్ చర్చించాలంటూ లో విపక్షాలు లేవనెత్తాయి. సోమవారం ఉభయ సభలు ప్రారంభం అయిన వెంటనే పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను లోక్‌సభ స్పీకర్ తీవ్రంగా ఖండించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయొద్దని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఆ ఘటన గురించి ప్రస్తావించాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ.. నినాదాలు ఆగలేదు. ఈ పరిస్థితుల మధ్యే లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కుంభమేళా ఘటనపై సమాధానమివ్వాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లాయి. మృతుల జాబితాను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మృతుల సంఖ్యను వెల్లడించేందుకు యోగి ప్రభుత్వం నిరాకరించిందని, వాస్తవ సంఖ్యను దాచిపెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ అజెండాపై బిజెనెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. నిబంధనలు 267 కింద ఇచ్చిన మొత్తం 9 నోటీసులను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. 2022 డిసెంబర్ 8, డిసెంబర్ 19న రూల్ నెంబర్ 267 కింద ఇచ్చిన వివరణను సభ్యులు గుర్తు చేసుకోవాలని రాజ్యసభ ఛైర్మన్ పేర్కొంటూ .. ఈనోటీసులు ఆ ఆదేశాలకు అనుగుణంగా లేనందున తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. కుంభమేళా నిర్వహణలో లోపాలు, రాజ్యాంగాన్ని అగౌరవపరచడంపై నోటీసులు వచ్చాయని అన్నారు. కుంభమేళా ఘటనపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.



## నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్



హైదరాబాద్,ఫిబ్రవరి3: రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు. ఈాష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయకుండానే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా థియరీపైనే దృష్టి సారించి, ప్రాక్టికల్స్‌ను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అవసరమైనా సామాగ్రి లేకపోవడం, మరికొన్నింటిలో నేర్పించే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రాక్టికల్స్‌లో ఫుల్ మార్కులు వేయించొచ్చులే అన్న ధీమా ప్రైవేట్ కళాశాలలు నామమాత్రంగానే ప్రయోగాలు నిర్వహించి, తమ విద్యార్థులకు ఫుల్ మార్కులు వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో తొలిసారి రాష్ట్రంలో సిసి కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో పూర్తి మార్కులు వస్తాయా..? లేదా..? అనేది చూడాలి. ఇంటర్ సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కీలకం. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎంపిసి వారికి 60 మార్కులు, బైపిసి వారికి 120 మార్కులు ఉన్నాయి. అయితే విద్యార్థులు వందకు వంద మార్కులు వస్తే తప్ప సంతృప్తి చెందడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వందకు వంద మార్కులు రావడంలో ప్రాక్టికల్ మార్కులు కీలకంగా మారనున్నాయి.

## సుంకాలపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3: సుంకాలపై అమెనికా అధ్యక్షుడు ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్నారు. ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదని, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసాగా ఉన్నారు. ముందునుంచి హెచ్చరిస్తున్నట్టుగానే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, కెనడా, చైనా పైనా సుంకాల కొరడా ఝుళిపించారు. అలాగే ఇప్పటికే పలుమార్లు భారత్‌ను టారిఫ్ కింగ్ అని విమర్శించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో భారత్ ఆందోళన చెందుతుందా..? అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కు ప్రశ్న ఎదురైంది. దీనికి ఆమె బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దీనిపై ఎలాంటి ఆందోళన చెందడం లేదు. భారత్ తయారీ కేంద్రంగా ఉండాలని మేం కోరుకుంటున్నాం. మా సేవల రంగంలో బలంగా ఉన్నాం. సాఫ్ట్‌వేర్, ఏఐ, స్టెమ్ ఆధారిత పరిశోధనల పరంగా భారత్ స్వదేశీ సామర్థ్యం కలిగిఉంది. మన బలాలేంటో మనకు తెలుసు. సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉంది. భారత్‌లో అందుబాటులో లేని కొన్ని ఉత్పత్తులను మనం దిగుమతి చేసుకోవాలి. అలాంటి వాటిపై అధిక సుంకం విధించి, భారత్‌లోకి రాకుండా ఆపడం వల్ల ఏ ప్రయోజనం లేదు. ఉత్పత్తి, తయారీ, ఎంఎస్‌ఎంఈలకు సంబంధించి భారత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉంది' అని మంత్రి వెల్లడించారు. ట్రంప్ వాణిజ్య యుద్ధ ప్రభావం భారత్‌పై ఎలా ఉండనుంది..? అనే ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. 'ఆ టారిఫ్‌ల ప్రభావం పరోక్షంగా మనపైనా ఉండొచ్చు. అయితే అది ఏ స్థాయిలో ఉండనుందనేది ప్రస్తుతానికి అంచనా వేయలేం. మేం మాత్రం అత్యంత అప్రమత్తతతో పరిస్థితులను గమనిస్తున్నాం' అని తెలిపారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25? చొప్పున, చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10? సుంకం విధిస్తూ తాజాగా కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం



చేశారు. తాము చేసిన సాయానికి ప్రతిఫలం ఇదా అని కెనడా వాపోగా, తాజా పరిణామాల వేళ తాము తలవంచబోమని మెక్సికో తేల్చిచెప్పింది. ట్రంప్ చర్యలపై మండిపడిన చైనా.. డబ్ల్యూటీవోలో సవాలు చేస్తామని ప్రకటించింది. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారీ బెదిరించకుండా, ఫెంటానిల్ లాంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా హితవు పలికింది.

## హిందూపురం మున్సిపల్ పీఠం టీడీపీ కైవసం

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. ఆరో వార్డు కౌన్సిలర్ రమేశ్ కుమార్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. చేతులెత్తే విధానంలో ఎన్నిక నిర్వహించారు. ఎన్డీఏ కూటమికి ఎంపీ, ఎమ్మెల్యే ఓటుతో కలిపి 23మంది బలం ఉండటంతో మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకుంది. వైసీపీ అభ్యర్థి లక్ష్మికి అనుకూలంగా 14 ఓట్లు పడ్డాయి. ఆరు నెలల క్రితం వైసీపీ ఛైర్ పర్సన్ ఇంద్రజ రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది.

## సంపాదకీయం

మంగళవారం 04-02-2025

# ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?

కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపిని..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్థితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకు క్రెడిట్స్‌గారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుమతులు కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకవక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోంది. దీంతో దిగుబడులపైనా దీని ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సింది. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్ప ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధి సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థలో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాసిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జీఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్ధిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం చేయాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.

# మౌని అమాస మహావిషాదంలో కుంభమేళా

ప్రయాగ్‌రాజ్:అది ఊహించని విషాదమేమీ కాదు. దానిపై ఏలిన వారి వాదనలూ, విన్యాసాలు కూడా ఊహించదగినవే. మహా కుంభమేళా గురించి సాగిన మహా హడావుడి ప్రచారంతో పోలిస్తే అక్కడ ముప్పై మంది బలైన తర్వాత రాజ్యమేలుతున్న మౌనం అలవాటైందే. పదిహేను కోట్ల మంది పుణ్యస్నానం చేయడానికి వస్తారని ఊదరగొట్టిన పాలకులు అంత మంది ప్రజల భద్రత కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఏర్పాట్లు చేశారనేదానికి మాత్రం సమాధానం లేదు. ట్రాఫిక్, మంచినీరు, రాకపోకలు, పారిశుధ్యం ఏ విషయంలోనూ కోట్ల మందికి అవసరమైన ఏర్పాట్లు అక్కడ లేవు. వారు కోరుకున్నట్టు స్నానాలు చేయడం పెద్ద సవాలుగా మారింది. విఐపిలకు మాత్రం పవిత్ర జలాలలో మునకలు వేసేందుకు కావలసినంత వసతి కల్పించారు. వారి కోసం విస్తారమైన సహాయక వ్యవస్థ ఏర్పాటు చేశారు. వారికి ఎలాగూ సమస్య వుండదు గాని భద్రత అవసరమైంది సామాన్య యాత్రీకులకే. తొక్కిసలాటల్లో చిక్కేది, ప్రాణాలు కోల్పోయేది వారే. ప్రయాగరాజ్‌గా పేరు మారిన అలహాబాద్ త్రివేణీ సంగమంలో మౌని అమావాస్యనాడు జరిగిన ఘోర విషాదం అందుకు భిన్నమైంది కాదు. మృతి చెందిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున సహాయం ప్రకటించడం తప్ప లోతైన పరిశీలన గానీ కనీస ఆత్మ విమర్శ గానీ లేవు. సర్కారు సంగతి అలావుంచితే బడా మీడియాలో పెద్ద భాగం కూడా ఇదే తంతు. అదే రోజున అమిత్ షా స్నానం ఈవెంట్‌ను గొప్పగా చెప్పిన మీడియా ఈ విషాదం తీవ్రతను దాని వెనక వైఫల్యాలను నివేదించడంలో విఫలమైంది లేదా దాటవేసింది. ఇంకా దారుణమేమంటే ఈ రోజున ప్రాణాలు పోగొట్టుకున్నవారు నేరుగా స్వర్గానికి, వైకుంఠానికి పోతారని కూడా ప్రచారాలు సోషల్ మీడియాలో నడుస్తున్నాయి. పురాణ సంబంధమైన విషయాల రచనలో సిద్ధహస్తుడైన దేవదత్తుని పట్నాయక్ దీనిపై వ్యాఖ్యానిస్తూ విశ్వాసం అనేది ఎలాంటి విషాదానికైనా భాష్యం చెప్పగలదని అన్నారు. ఎందుకంటే త్రివేణీ సంగమంలో ఈ కుంభమేళా వెనక నమ్మకమే అది. దేవదానవులు సముద్రాన్ని మథించి అమృతం సంపాదించినప్పుడు కొన్ని చుక్కలు త్రివేణీ సంగమంలో కలిశాయి గనక అది పవిత్ర ప్రదేశమైందంటారు భక్తులు. త్రివేణీ అంటూ మూడు నదులను సూచిస్తున్నా సరస్వతీ నది ఉనికి ఇప్పటికీ అగోచరమే. కాకపోతే మీడియా విస్తరణ కారణంగా క్రమేణా ఇలాంటి క్రతువులు భారీ ఈవెంట్లుగా మారిపోయాయి.

### అఘోరాల అఖడాల హడావుడి

పన్నెరడేళ్లకు ఒకసారి జరిగే పుష్కరాలు 12 గడిస్తే అంటే 144 ఏళ్లకు ప్రత్యేక మహా కుంభమేళాలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం తప్ప మరొకటి కాదనే ప్రచారాలు ఉధృతంగా నడిచాయి. అందులోనూ మౌని అమావాస్య మరింత ప్రత్యేకమన్నారు. ఈ సహస్రాబ్ది ప్రారంభంలో 2001లో కుంభమేళా నాటికే మీడియా సందడి మిన్నంటింది. అప్పుడే నగ నాగ సాధువులు ప్రత్యేకాకర్షణగా మారిపోయారు. పత్రికల నిండా, చానళ్ల ప్రసారాలలో వారే. హిందీ మీడియాలో ఇది మరెన్నో రెట్లు అధికంగా వుంటుంది. నాగ సాధువులు శంకరాచార్యుడు ఎప్పుడో స్థాపించిన శాఖకు చెందిన వారుగా చెబుతుంటారు. వారికోసం కేటాయించిన స్థలాలనే ఆఖడాలు అంటారు. కుంభమేళాలలో ఇలాంటి అఖాడాలు అనేకం వుంటాయి. యు.పి ప్రభుత్వం కుంభమేళాలో మత సమ్మేళనం (పార్లమెంటు) కూడా జరపుతారు. యు.పి ప్రభుత్వం ఇందుకు స్థలం కేటాయించడం గతంలోనే వివాదమైంది.

### భక్తితో పాటు భంగు కూడానా?

ఈ సాధువుల్లో ఎవరు ఎక్కువ, ఏ బృందం ముందు, ఎవరు వెనక వంటి అంశాలపై తగాదాలు కూడా జరుగుతుంటాయి. విదేశాల నుంచి వచ్చేవారికి ప్రత్యేక ప్రచారం, హైప్ వుంటాయి. భక్తి భజనలతో పాటు భంగు వంటివి కూడా ఇక్కడ యథేచ్ఛగా సేవిస్తుంటారని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతుంటాయి. క్రమం తప్పకుండా వాటిని చిత్రించేందుకే తాను కుంభమేళాకు వస్తుంటానని ఫ్రెంచి ఫోటోగ్రాఫర్ ఒకరు ప్రకటించారు. అసలు తాను వచ్చేదే అందుకోసమని ముంబాయికి చెందిన నరేంద్ర మీడియాతో చెప్పారు. గతంలోనైతే నిర్మోహి అఖడాకు చెందిన తాతంబరి బాబా ఫోకస్ పొందారు. దేశీయ సాధువులకు తోడు మామూలు సన్యాసులు కూడా వస్తారు. వీరందరితో ప్రయాగ రాజ్ ముందే కిక్కిరిసిపోయింది. మొబైల్ ఫోన్లు, ఇంటర్‌నెట్లు విచ్చలవిడిగా వ్యాపింపచేసే సందేశాలు సమాచారాలతో మొదలు పెట్టినా త్వరగానే వాటికి అంతరాయం ఏర్పడిందట. ప్రత్యేకించి జియో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లు గంటల తరబడి పనిచేయలేదట. ఒకవైపు అమావాస్యరోజు స్నానం చేస్తేనే పుణ్యం అత్యధికంగా వస్తుందనే నమ్మకం, మరోవైపు కదలలేని తొక్కిడి, ఇంకోవైపు ట్రాఫిక్ ఆంక్షలు, సమాచారం తెలుసుకోలేని ప్రతిష్టంభన వీటన్నిటి మధ్యన ఈ విధమైన విషాదాలు జరడగంలో ఆశ్చర్యం ఏముంది? అసలు ఎంతమంది చనిపోయారనే దానిపైన కూడా కనీస స్పష్టత లేకపోయింది. ఇక తమవారు ఏమైపోయారనే భయాందోళనలు మరింత ఒత్తిడి పెంచుతాయి.

### నిజంగా జరిగిందేంటి?

వి.ఐ.పి ల తాకిడి మధ్య ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేసే పేరుతో అలాగే ఆపి వుంచి, తర్వాత అందరిని ఒకే చిన్న వంతెన మీదుగా వదలడంతో ఈ దారుణం జరిగిందని ప్రాథమిక నివేదికలు చెప్పాయి. 28 చిన్న చిన్న వంతెనలను ఒకేసారి రాకపోకలు నిలిపేశారు. దాంతో లక్షల కోట్ల యాత్రీకులు చిన్న చిన్న రోడ్లపై పడ్డారు. ఆ తొక్కిసలాటలో వారు గంగా నదిని దాటడం అసంభవమే అయింది.



దానికి తోడు జనవరి 28న అంటే అమావాస్య రోజున పోలీసులు విచక్షణా రహితంగా ఎటు పడితే అటు తోసేయడం, అడ్డుకోవడం ఉద్రిక్తత పెంచింది. ఉదయం మొదలైన ఈ ఒత్తిడి రాత్రి వేళకు పరాకాష్టకు చేరి మహోపద్రవంగా మారింది. సంధ్య వాలుతున్న కొద్దీ అమావాస్య తిథి ఘడియలు వస్తున్నాయని లౌడ్ స్పీకర్లలో ప్రకటనలు మార్మోగాయి. నిజంగా స్నానం చేయవలసింది తెల్లవారుఝామున అని అనుభవజ్ఞులైన పెద్దవారైన యాత్రీకులు చెబుతుండడంతో లక్షల మంది నదీ తీరంలోనే నిద్ర పోయారు. తెల్లవారగానే లేచి నదిలో మునగాలని వారి ఆలోచనగా వుండింది. అయితే అర్థరాత్రి 1.30 సమయంలో నదీ తీరానికి కొత్తగా యాత్రీకుల బృందం ఒకటి వచ్చింది. వారి రాకతో వచ్చిన తొక్కిడి ఒకటైతే వెంటనే పోలీసులు వారిని ఇరుకైన సందుల్లోకి తోయడం మొదలెట్టారట. ఈ పరస్పర తోపులాటలో గందరగోళం అయోమయం తాండవించాయి. క్రమేణా ఇది అందరిలో భయాందోళనలకు, కంగారుకు కారణమైంది.అంత పెద్ద యాత్రీకుల బృందాలను పోలీసులు తోసేస్తుంటే వారు ముందుకు వచ్చినప్పుడు అక్కడ నిద్రపోతున్న వేల లక్షల మంది భక్తుల గతి ఏమయ్యేట్టు? అసహాయంగా వారిలో అనేకులు ప్రాణాలు కోల్పోయారు. కేవలం నిర్వహణా లోపం వల్లనే ఇంత ఘోరం జరిగిందనేది అక్కడ ప్రతి ఒక్కరి నోట వినిపించిన మాట.

### విఐపిల జాతర

దానికి తోడు అందరూ అన్నట్టు ఈ కుంభమేళా విఐపి కేంద్రంగా జరిగింది. వారి సెల్ఫీలు, ఫొటో యాప్‌లు, ప్రచారం కోసం మీడియాను తెచ్చుకోవడం, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం అంతా వాతావరణాన్ని కల్లోలితం చేసింది. విదేశీ ప్రతినిధి బృందాలను గొప్పగా చూపించడం మరో ప్రహసనమైంది. ఈ క్రమంలో మామూలు భక్తులు పూర్తిగా విస్మరణకు గురయ్యారు. షరా మామూలుగా ఇలాంటి భారీ జాతరలు వ్యాపారాలకు ప్రత్యేక సందర్భాలు. పర్యాటక ఆర్థిక వ్యవస్థకు ఇవే కీలకమనే వ్యూహంతో వున్న దాన్ని పది రెట్లు ప్రచారంలో పెట్టడం, అసలు ప్రపంచంలోకెల్లా ఇదే అతి పెద్ద సంఘటన అనే భావం పెంచాలన్నది కేంద్రం యోచన. ఇక సనాతనవాదులైతే గనక భౌతిక ప్రపంచంలో ఎన్ని కొరతలున్నా ఆధ్యాత్మిక ప్రపంచంలో మత విశ్వాసాలలో భారతీయులకు సాటి లేదని చాటిచెప్పడానికి కుంభమేళాను వేదికగా చేసుకుంటారు. మౌని అమావాస్య రోజున క్రైస్తవుల జెరూసలేములో కన్నా, ముస్లిం పవిత్ర క్షేత్రమైన మక్కాలోకన్నా ఇక్కడే ఎక్కువ మంది సమకూరారని ప్రపంచానికి చూపడం వారి పరమ లక్ష్యమని చెబుతారు దేవదత్తుని పట్నాయక్. పైగా హిందూ మత గ్రంథం ఏదీ ఆ మాట ఆదేశించకపోయినా కేవలం స్వచ్ఛందంగా ఇంతమంది రావడం మా మతం గొప్పతనమనేది సనాతనుల ప్రచార సారం.

### హిందూత్వ పోటీ

హిందూత్వ ప్రచారం పెరిగేకొద్దీ హిందూ మతానికి కూడా ఏదో ఒక ప్రక్రియ కావాలనే ప్రయత్నం పెరిగింది. ముస్లిములు హజ్ చేసినట్టుగా హిందువులు కూడా ఏదో ఒకటి చేయాలి గనక 2024లో అయోధ్యలో సమీకృతులైనట్టే 2025లో ప్రయాగరాజ్‌కు చేరుకున్నారని పట్నాయక్ ఇచ్చిన వివరణ తర్కబద్ధంగానే కనిపిస్తుంది. ఏడో శతాబ్దిలో మొదటగా కనిపిస్తున్న ఈ కథలు ప్రస్తావనలు కాలక్రమంలో చాలా మార్పులకు గురైనాయి. మోడీ హయాంలో యోగి పాలనలో అవి పరాకాష్టకు చేరాయి. దీనికి మళ్లీ రాశులతో సంబంధం. రిషభ్ మేళా, కుంభమేళా, సింహస్థమేళా%లో%ఇలా చాలా వున్నాయి. అయితే నెమ్మదిగా ఈ అమృతం ప్రయాగ రాజ్ దగ్గరైతే ఎప్పుడూ వుంటుందనే నమ్మకాలతో వీటన్నిటికీ కుంభమేళా అనే పేరు ఖాయం చేశారు. బిజెపికి మెజార్టీ రాకపోవడం, త్వరలో యు.పి శాసనసభ ఎన్నికలు జరగనుండటం వల్ల ఈసారి మరింత కేంద్రీకరించారు (ఈ ఊపులోనే నటుడు ప్రకాశ్ రాజ్ వంటి వారు కూడా స్నానాలు చేస్తున్నట్టు ఫేక్ వీడియో సృష్టించి వదిలారు. దానికి ఆయన తీవ్రంగా స్పందించడమే గాక సిగ్గులేదా ఇలా చేయడానికి అని ప్రశ్నించారు). ఇంతగా ప్రచారం చేసిన వారు వచ్చిన వారికి తగినట్టు భద్రతా ఏర్పాట్లు ఏమాత్రం చేయకపోవడం నిజంగా సిగ్గుచేటే. గతంలోనూ ఈ ప్రాంతంలో ఇలాగే వందల మంది తొక్కిసలాటలో మరణించిన ఘటనలు నమోదైవున్నాయి. తెలుగునాట తిరుపతిలో తొక్కిసలాట, పదేళ్ల కిందట గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట గుర్తు చేసుకుంటే విశ్వాసంతో పాటు భద్రత కూడా చూసుకోవాలనే విచక్షణ చాలా అవసరమని స్పష్టమవుతుంది.

# నిధులు ఇవ్వనివారే పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటు

అమరావతి,గతంలో వైసీపీ నేతలు ఫీజు రీయింబర్స్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకుండా, ఇప్పుడు పోరుబాట పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటని శాప్ ఛైర్మన్ రవి నాయుడు విమర్శించారు. శనివారం కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలోని డీఎస్‌ఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఈ అంశాన్ని రాజకీయంగా వినియోగించుకుని ప్రజల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ పథకం ద్వారా ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని జగన్ తన ప్రభుత్వంలో నీరు గార్చారని రవి నాయుడు అన్నారు. వారి వల్ల అనేక మంది విద్యార్థులు డబ్బులు కట్టలేదని, వారికి సంబంధించిన రెండు లక్షల సర్టిఫికెట్లు ఇంకా కాలేజీల్లోనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అవుతుందని, విద్యార్థులు వైసీపీ నేతల డైవర్షన్ పాలిటిక్స్ నమ్మొద్దని సూచించారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ. 119 కోట్ల స్కాం జరిగిందని పేర్కొన్న రవి నాయుడు, దీనిపై సీబీఐ ఎంక్వైరీ జరపాలని కోరారు. “మాజీ మంత్రి రోజా, మాజీ శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, చివరికి జగన్ పై కూడా చర్యలు తీసుకోవాలి” అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నారైలు ఏపీ క్రీడాకారులను దత్తత తీసుకోవాలని రవి నాయుడు అభ్యర్థించారు. మీకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక గౌరవం ఇస్తుందని ఆయన అన్నారు. ఈ క్రమంలో క్రీడాకారుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో చేస్తున్న పథకాలను వివరించారు. కర్నూలులో రెండు క్రీడా సముదాయాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. “క్రీడాకారులకు ఒక్కో జిల్లాకు ఒక్కోరకం డ్రెస్ కోడ్‌లతో దుస్తులు, ఖర్చులకు ప్రభుత్వం డబ్బులు ఇస్తోంది. మంత్రి నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రవి నాయుడు అన్నారు.

# మచిలీపట్నంలోని కర్ణాటక బ్యాంకులో భారీ మోసం

అమరావతి,మచిలీపట్నంలోని కర్ణాటక బ్యాంకులో భారీ మోసం జరిగినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ బ్యాంకులో శుక్రవారం గోల్డ్ స్థానంలో రోల్డ్ గోల్డ్ నగలు పెట్టి, రూ. 1.70 కోట్లు విలువైన నగలను కాజేశారు. ఈ మోసం ఘటనలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావు, ఇంకొంత మంది సిబ్బంది పాలుపంచుకుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్యాంకులో భద్రపరిచిన నగలు రోల్డ్ గోల్డ్‌గా ఎలా మారాయి, వాటిని ఎలా కొట్టేశారనే దానిపై ఆరా తీయనున్నారు. ఆ క్రమంలో బ్యాంకులో పనిచేసిన ఉద్యోగులందరినీ కోర్టు ముందు తీసుకెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. అయితే దాదాపు రూ. 1.70 కోట్లు విలువైన గోల్డ్ బ్యాంకులో భద్రపరిచినట్లు తెలుస్తోంది. ఈ నగలు పదిరోజుల క్రితం రోల్డ్ గోల్డ్ నగలతో మార్చినట్లు తెలుస్తోంది. మలిచిపట్నం బ్యాంకులోని శ్రీవిద్యాధర్ అనే ఖాతాదారుడు తన నగల జమబాక్స్‌ని తెరిచినపుడు వాటి స్థానంలో పెద్ద వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో అసలు నగల స్థానంలో ఉండాల్సిన పసిడి బంగారు నగలు రోల్డ్ గోల్డ్ నగలుగా మారిపోయాయి. దీంతో బ్యాంకు సిబ్బందితోపాటు ముఖ్యంగా అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావుపై అనుమానాలు ఎక్కువగా ఉన్నాయనిపిస్తోంది. ఈ తరహా మోసాలు గత కొన్ని రోజుల నుంచి మచిలీపట్నంలోని కొన్ని ఇతర బ్యాంకుల్లో కూడా సంభవించాయని స్థానికులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, అవి ఇంకా దొరకలేదని బాధితులు వాపోతున్నారు. మోసానికి గురైన ఖాతాదారులు, తమ నగలను తిరిగి పొందలేకపోవడంతో వారు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై పోలీసు శాఖ పూర్తి స్థాయిలో దర్యాప్తు ప్రారంభించింది. ఇప్పటికే బ్యాంకులోని సిబ్బందిని ప్రశ్నించామని చెబుతున్నారు. నగలు ఎలా మార్చడం జరిగిందో, అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావు ఇందులో పాత్ర ఉందో తెలుసుకోవాలన్న దిశలో దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారిని త్వరలో అరెస్టు చేసి కట్టుదిట్టంగా శిక్ష విధించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

# విద్యార్థులతో కారు కడిగించిన టీచర్

అమరావతి,ముగ్గురు విద్యార్థులతో ఓ ఉపాధ్యాయురాలు తన కారును కడిగించిన సంఘటన రాజమండ్రి జిల్లా రంగంపేట మండలంలోని వెంకటాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. ఈ విషయం తెలిసిన విద్యాశాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. పైగా స్థానిక ప్రభుత్వ అధికారులు కూడా ఈ విషయంపై స్పందించారు. ఈ సంఘటన గురించి విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాలలు.. విద్యార్థుల భద్రతకే ప్రాధాన్యతనిచ్చే స్థలాలుగా ఉండాలని పేర్కొన్నారు. చట్టాల ప్రకారం ఉపాధ్యాయులైనా సరే, విద్యార్థుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పని చేయించే ఏ విధానమైనా కూడా విద్యార్థుల విషయంలో అనుకూలంగా ఉండాలన్నారు. ఒకవేళ విద్యార్థులపై పని ఒత్తిడి తీసుకొస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు ఈ సంఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా, బుద్ధులు చెప్పాల్సిన టీచర్లు, ఇలా విద్యార్థులతో పనులు చేయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పనులు చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో పిల్లల సంరక్షణ బాధ్యత ఎలా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాలకార్మిక చట్టం ప్రకారం, 14 సంవత్సరాల వయస్సులోపు చిన్న పిల్లలు పనుల్లో పాల్గొనడం నిషేధించబడింది. ఇది విద్యార్థులను అనవసరంగా పనిలో బలవంతం చేయడాన్ని అరికట్టడానికి రూపొందించబడింది. 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విద్యార్థులందరూ పాఠశాలలో చదువు, ఆటలు ఇతర సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనాలని తెలుపుతుంది. ఈ చట్టం ప్రకారం విద్యార్థులను ప్రైవేట్ లేదా ప్రభుత్వ రంగంలో అనవసరమైన పనుల్లో బలవంతంగా పనిచేయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.

# బిల్లుల కోసం మళ్లీ పోరుబాట..



హైదరాబాద్, పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు మళ్లీ పోరుబాట పట్టనున్నారు. సర్కా రు పట్టించుకోలేదు ఇక తాడోపేడో తేల్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో త్వరలోనే చెల్లిస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఇచ్చిన హామీకి అతిగతీ లేకుండాపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ నెల 5న సీఎం క్యాంప్ ఆఫీసు, మంత్రుల ఇండ్ల ముట్టడి, సెక్రటేరియట్ వద్ద నిరసన తెలపాలని సర్పంచులు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. సర్పంచులుసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసేందుకు ముందుకు వచ్చారు.

### ఇటు వినతులు.. అటు నిరసనలు

అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు క్లియర్ దానికి కాంగ్రెస్ ముఖ్యనేతలు పదేపదే చెప్పారు. దాదాపు ఆరు నెలల తర్వాత రూ.691.53 కోట్లు బకాయిలు ఉన్నాయని లెక్కతేల్చారు. కానీ, గద్దెనెక్కి 400 రోజులు దాటినా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. నిరుడు డిసెంబర్‌లో ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో తొందరలో చెల్లిస్తామని ప్రకటించారు. ప్రతిపక్షాల ఒత్తిడి, మాజీ సర్పంచుల ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఏర్పాటు చేసిన పనులకు ఉపాధి నిధులు విడుదల చేసింది. గతంలో ఎంబీ రికార్డు అయిన చెక్కుల ఫ్రీజింగ్ ఎత్తివేసింది. అయితే దీనివల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని మాజీ సర్పంచులు చెబుతున్నారు.

### అప్పుల భారంతో సతమతం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెప్రగతి కింద నెలనెల రూ.150 కోట్ల చొప్పున ఠంఛన్‌గా నిధులు విడుదల చేసింది. దీనికితోడు ఆర్థిక సంఘం నిధులు కూడా ఖాతాల్లో జమచేసేది. 2023లో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో నిధుల విడుదలలో జాప్యం జరిగింది. అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్ సర్పంచుల బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం చేస్తోంది. దీంతో వారిపై అప్పుల భారం పెరిగి సతమతమవుతున్నారు.

## త్రివేణి సంగంలో పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్ ,ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు హాజరై త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రష్యా, ఉక్రెయిన్, అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్ , కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవియా, తదితర 77 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి వచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కుంభమేళాను సందర్శించారు.

## బడ్జెట్ పోలవరానికి రూ. 12,157.53 కోట్లు

అమరావతి,కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపును ప్రస్తావించారు. పోలవరానికి రూ. 12,157.53 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంట 15 నిమిషాల పాటు కొనసాగిన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులపై నిధుల కేటాయింపును వెల్లడించారు. ఇందులో భాగంగా గతంలో ప్రకటించిన విధంగా పోలవరానికి నిధుల కేటాయింపును బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మధ్య నుంచి వెళ్లే గోదావరి నదిపై బహుళార్థక ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు గత కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ హోదాను కల్పించింది. గత దశాబ్దకాలంగా ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి.

# ఓడించడం సాధ్యమేనా..?

కరీంనగర్: మొన్నటివరకి ఒకే పార్టీ లో కలిసిమెలసి ఉన్నారు. పరిపాలన, ఇతరాత్ర వ్యవహారాల్లో అన్నీ తామై నడిపిస్తూ అంటకాగారు. ఏళ్ల తరబడి కొనసాగిన వారి స్నేహబంధం తెగిపోయింది. వారిలో ఒకరు పార్టీ మారగానే ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నారు. పరస్పరం అవినీతి బురదజల్లుకుంటున్నారు. మొన్నటి దాక చెట్టాపట్టాలేసుకొని తిరిగిన నాయకులు ఇప్పుడు తమతో పాటు పార్టీకి కూడా అవినీతి మరకలు అంటిస్తుండటం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇంతకీ శత్రువులుగా మారిన ఆ మిత్రులు ఎవరు?కరీంనగర్ మున్సిపల్ కార్పరేషన్ మేయర్ సునీల్ రావు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి బీజేపీ కండువా కప్పుకున్నారు. దాంత ఇన్ని రోజులు గులాబీ పార్టీలో ఆప్త మిత్రుల్లా వ్యవహరించిన మేయర్ సునీల్ రావు, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఏర్పడింది. మేయర్ పదవీకాలం ముగుస్తున్న సమయంలో సునీల్ రావు పార్టీ మారాడాన్ని గంగుల కమలాకర్ వర్గం జీర్ణించుకోలేక పోతుందంట. బీఆర్ఎస్ లోకి వచ్చాడు మేయర్ పదవి దక్కించుకున్నాడు.. పదవీ కాలం ముగుస్తుండంతో పార్టీ ఫిరాయించేశాడని దుమ్మెత్తిపోస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తాజాగా గంగుల కమలాకర్ వర్గం కార్పొరేటర్లు మేయర్ సునీల్‌రావుపై అవిశ్వాసం కూడా పెట్టారు. నిన్న మొన్నటివరకి తామంతా ఒకటేనంటూ ఢంకా బజాయించిన నేతలు.. ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో కార్పోరేషన్ లో అవివీతి జరిగిందని పరస్పరం ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. అయితే మేయర్, ఎమ్మెల్యేల మధ్య మొదటి నుంచి విభేదాలు ఉన్నాయంట. ఇప్పుడు మేయర్ పార్టీ మారడంతో నివురుగప్పిన నిప్పులా ఉన్న విభేదాలు భగ్గుమంటున్నాయంట. అవినీతి ఆరోపణలు, ఆక్రమణలపై విచారణ జరపాలని సవాళ్లు చేసుకుంటున్నారు.సునీల్ రావు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కంటే ముందే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు.. కరీంనగర్‌లో రావు సాబ్‌గా పిలుచుకునే సునీల్ రావుకు ఆ పార్టీలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ అండదండా లతో పాటు బీఆర్ఎస్ పెద్దలు అంతే వాల్యూ ఇచ్చారు. కరీంనగర్ కార్పోరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక డివిజన్లు గెలవడంలో గంగుల కమలాకర్ కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ మేయర్ అభ్యర్థిని ఎంపిక చేసే టైమ్‌లో అప్పటి మంత్రి గంగుల కమలాకర్ తన చిన్ననాటి మిత్రుడు రాజేందర్‌రావుని మేయర్ చేయాలని భావించి అధిష్టానానికి సిఫార్సు చేశారు.అయితే బీఆర్ఎస్ మాత్రం స్థానిక మంత్రి సిఫార్సులు పట్టించుకోకుండా సునీల్ రావుకే మేయర్‌గా అవకాశం కల్పించింది .. అప్పట్లో ఇద్దరూ కలిసిమెలిసి కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి చేయాలని కేసీఆర్ బలంగా ఆదేశించారు. అయినా కొద్ది రోజులు మేయర్, ఎమ్మెల్యేలు అంటీముట్టనట్టుగానే మెసిలారు.. ఆ క్రమంలో గంగుల కమలాకర్ మంత్రి కావడంతో తప్పని పరిస్థితులలో సునీల్ రావు కలిసిపోయాడు.. మేయర్‌గా తాను సూచించిన వ్యక్తికి అవకాశం దక్కకపోవడంతో.. డిప్యూటీ మేయర్ పదవిని గంగుల తన అనుంగ అనుచరుడు చల్లా హరిశంకర్ సతీమణి చల్ల స్వరూపరాణికి ఇప్పించుకోగలిగారు.ఇక అసెంబ్లీ ఎన్నికల తర్వాత గంగుల, సునీల్‌ల మధ్య విభేదాలు మళ్లీ బహిర్గతమయ్యాయి. ఆ ఎన్నికలలో మేయర్ సునీల్ రావు బీఆర్ఎస్ కి సపోర్ట్ చేయకుండా బీజేపీకి చేశారని ఎమ్మెల్యే వర్గం ఆరోపణలు గుప్పించింది. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో మేయర్ ఎమ్మెల్యే గంగుల తో సంబంధాలు తగ్గించేశారు. తరువాత జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బండి సంజయ్‌కి ఫుల్ సపోర్ట్ చేసారు. పార్లమెంటు ఎన్నికల కంటే ముందూ బండిసంజయ్ పై ఒంటికాలిపై లేగుస్తూ ప్రెస్‌మీట్‌లు పెట్టిన సునీల్ రావు ..ఆయన రెండో సారి భారీ మెజార్టీతో గెలిచి.. కేంద్రమంత్రి వర్గంలో చేరడంతో ప్లేట్ మార్చేశారు.బండిసంజయ్ కేంద్రమంత్రి అయ్యాక అయనని కలిసి బోకే ఇవ్వడంతో ఆరునెలల ముందే సునీల్ రావు బీజేపీలో చేరతారన్న పుకార్లు షికారు చేశాయి. ఇదే సమయంలో సునీల్ రావు నిబంధనలకు విరుద్ధంగా విదేశాల్లో అధికారిక పర్యటనకు ఎలా వెళతారంటూ గంగుల వర్గం కలెక్టర్ కి ఫిర్యాదు చేసింది.. మేయర్‌ని తప్పించి డిప్యూటీ మేయర్‌కి చార్జ్ ఇవ్వాలని పెద్ద రచ్చే చేసింది. దీంతో మేయర్ సాబ్ పర్యటన పూర్తికాకుండా అర్ధాంతరంగా తిరిగి వచ్చేశారు. అప్పటినుండే వారిద్దరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. గంగుల కమలాకర్ బీఆర్ఎస్ నుంచి తన వర్గం కార్పొరేటర్లో కాంగ్రెస్ లోకి వెళ్ళినా చూస్తూ ఉండిపోయారు. గంగుల ప్రోత్సాహంతోనే వారు పార్టీ మారారన్న ప్రచారం జరిగింది. తర్వాత కొద్దిరోజుల నుండి సైలెంట్ గా ఉన్నా గంగుల కమలాకర్ ఇప్పుడు మేయర్ పార్టీ మారడంతో ఒక్కసారిగా రెచ్చిపోతున్నారు.సునీల్ రావు, గంగుల కమలాకర్‌ల ఆరోపణలు, ప్రత్యారోపణలు హాట్‌టాపిక్‌గా మారాయి. సునీల్ పార్టీ మారుతూ బీఆర్ఎస్‌ని, పార్టీ పెద్దలని ఏమి అనకుండా డైరెక్ట్‌గా గంగులని టార్గెట్ చేసారు. టెండర్ల సమయంలో కమీషన్లు దండుకున్నారని.. కేబుల్ బ్రిడ్జ్ మానేరు రివర్ ఫ్రంట్ టెండర్లలో అంతా అవినీతే జరిగిందని గంగుల కమలాకర్‌పై ధ్వజమెత్తారు. తాను కరీంనగర్ కార్పొరేషన్ ని స్మార్ట్ సిటీ నిధులతో అభివృద్ధి పరుస్తుంటే అడుగడుగునా అడ్డుకున్నారని.. కమిషన్ల గంగుల అంటూ మాజీ మంత్రికి ట్యాగ్ లైన్ తగిలించేశారు.

# తెలుగు తమ్ముళ్ల ఎత్తులు..

విజయనగరం:విజయనగరం డీసీసీబీ ఛైర్మన్ పీఠం కోసం జోరుగా పావులు కదుపుతున్నారు నేతలు. నెల్లిమర్ల నియోజకవర్గంలో టీడీపీ సీనియర్ నేత, రైతు కుటుంబ నేపథ్యం ఉన్న కడగల ఆనంద్ తీవ్రంగానే ప్రయత్నాలు చేస్తున్నారు. కడగల ఆనంద్ ఫ్యామిలీ ఏళ్లుగా టీడీపీనే అంటిపెట్టుకుని ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో పార్టీ టికెట్ కోసం కూడా ప్రయత్నం చేశారు.కానీ, రాజకీయ కారణాల వలన అది సాధ్యంకాలేదు. సుదీర్ఘకాలంగా టీడీపీలో ఉంటున్నా ఈ కుటుంబానికి పదవులు వరించడం లేదు. దీంతో ఈ సారి డీసీసీబీ ఛైర్మన్ పదవి కోసం కలవని నేత, ఎక్కని గడప లేదంటే అతిశయోక్తి కాదు. అయితే ఈయన ప్రయత్నా లకు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది.చీపురుపల్లి టీడీపీ సీనియర్ నేత త్రిమూర్తుల రాజు పేరును ఎంపీ అప్పలనాయుడు తెరపైకి తీసుకొచ్చినట్లు టాక్. ఈ విషయంలో కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ప్రమేయం కూడా ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నా యి. అశోక్ గజపతిరాజుతో సంప్రదింపులు జరిగాకే, త్రిమూర్తుల రాజు పేరును ఎంపీ కలిశెట్టి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ పదవి కోసం రెండు వర్గాలు తమవంతు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.

సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా ఉండే పదవి

డీసీసీబీ ఛైర్మన్ పోస్ట్ అంటే జిల్లాలో పొలిటికల్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా ఉండే పదవి. మాజీమంత్రి బొత్స వంటి నేతలకు రాజకీయ పునాది పడింది ఇక్కడ నుంచే. డీసీసీబీ డైరెక్టర్‌గా, ఛైర్మన్‌గా పనిచేసిన బొత్స, ఆపై రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. అప్పటి నుంచి ఈ పదవి అంటే రాజకీయంగా క్రేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే తూర్పుకాపు సామాజిక వర్గానికి చెందిన కడగల ఆనంద్ ఈ పదవిని ఆశిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆనంద్‌ను కాదని, త్రిమూర్తుల రాజు పేరు ఎంపీ కలిశెట్టి తెరమీదకు తీసుకురావడంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.డీసీసీబీ ఛైర్మన్‌గా కడగల ఆనంద్ పేరు దాదాపు ఖరారైనట్లే, ఇక జాబితా విడుదల అవడమే ఆలస్యం అని అంతా ఎదురుచూస్తోన్న తరుణంలో త్రిమూర్తుల రాజు పేరు బయటకు రావడం వెనుక ఆనంద్ వర్గం ఆందోళన చెందుతోందట.

# ట్రంప్ టారిఫ్ వార్.. చైనా, కెనడా, మెక్సికోపై భారీగా సుంకాలు



వాషింగ్టన్,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. ఆయా దేశాల దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తామంటూ మొదటి నుంచి చెబుతున్న అగ్రరాజ్య అధినేత.. ఆ హెచ్చరికలను నిజం చేశారు. కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధించే దస్త్రంపై శనివారం సంతకం చేశారు. దీంతో ప్రపంచ దేశాల మధ్య ట్రేడ్ వార్‌కు తెరలేచింది. దీనికి ప్రతిస్పందనగా కెనడా ప్రతీకార చర్యలకు దిగింది. అమెరికా నుంచి తమదేశానికి వచ్చే 155 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై తాము 25 శాతం సుంకాలు విధించినట్టు, వాటిని అమలు చేస్తున్నట్టు ప్రకటించింది. ప్రపంచంలో రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఏర్పడిన ఉద్రిక్తతల ప్రభావం మిగిలిన దేశాలకు కూడా వ్యాపిస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరో పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన భారత్‌పై సైతం రేపో మాపో ఆంక్షలు విధించే అవకాశముందని వారు తెలిపారు. అమెరికా చర్యపై చైనా డబ్ల్యూటీవోను ఆశ్రయించినా, ప్రతీకార చర్యలకు దిగినా ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపరంగా పలు అంతరాయాలు ఏర్పడతాయని అంటున్నారు. పైగా దీని కారణంగా అమెరికా వృద్ధి తగ్గుతుందని, మిగిలిన దేశాల్లో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని అవి హెచ్చరిస్తున్నాయి.

వలసలు, డ్రగ్స్‌కు అడ్డుకట్ట వేసేందుకే..

ఎన్నికల ప్రచారం సందర్భంగా ట్రంప్ తాను చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. అక్రమ వలసదారులు, డ్రగ్స్‌ను అరికట్టడానికే తానీ చర్య తీసుకున్నట్టు తాజాగా ఆయన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో వెల్లడించారు. 'మెక్సికో, కెనడా(కెనడియన్ ఎనర్జీపై 10 శాతం) దేశాల దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నా. అలాగే చైనా నుంచి అదనంగా 10 శాతం వసూలు చేస్తా. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం (ఐఈఈపీఏ) ప్రకారం దీనిని అమలు చేస్తున్నా. ఎందుకంటే అక్రమ వలసదారులు, ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు మా పౌరుల ప్రాణాలను తీస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా వాటిని అరికట్టి, వారందరి రక్షణ చూడటం నా బాధ్యత. సరిహద్దులు, ఇతర మార్గాల నుంచి వెల్లువలా అమెరికాలోకి వస్తున్న అక్రమ వలసదారులను అడ్డుకుంటానని ఎన్నికల ప్రచారంలోనే హామీ ఇచ్చా. అందుకే అమెరికా పౌరులు అధికులు నాకు ఓటేసి పట్టం కట్టారు' అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సుంకాలు అమలుచేయడానికి ట్రంప్ ఆర్థిక అత్యవసర స్థితిని ప్రకటించారు. ఈ సుంకాల అమలు మంగళవారం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

కెనడా ప్రతీకార చర్యలు

కెనడా దిగుమతులపై ట్రంప్ విధించిన సుంకాలపై కెనడా కూడా తీవ్రంగానే స్పందించింది. '155 బిలియన్ కెనడియన్ డాలర్ల అమెరికా దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నాం. వాషింగ్టన్ చర్యలకు ఇది మా ప్రతిస్పందన. ఇందులో 35 బిలియన్ డాలర్ల వస్తువులపై సుంకాలు మంగళవారం నుంచే అమల్లోకి వస్తాయి. మిగిలినవి 21 రోజుల తర్వాత అమలవుతాయి' అని కెనడా ప్రధాని ట్రూడో ప్రకటించారు.

మండిపడ్డ మెక్సికో

తమపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించడం పట్ల మెక్సికో మండిపడింది. అమెరికా చర్యకు ప్రతీకార చర్యకు దిగాలని ఆ దేశ అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ పార్డో ఆదేశించారు. అమెరికా వాణిజ్య చర్యలపై తమ వద్ద ప్లాన్ ఏ, ప్లాన్ బీ, ప్లాన్ సీ సహా పలు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. క్రిమినల్ సంస్థలతో మెక్సికో ప్రభుత్వానికి సంబంధాలు ఉన్నాయని అమెరికా చేస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. అత్యంత శక్తివంతమైన సింథటిక్ ఓపియాయిడ్ అయిన ఫెంటానిల్ వినియోగంపై మెక్సికో అధ్యక్షురాలు అమెరికా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. గత నాలుగు నెలలుగా తమ దేశంలో 40 టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోగా అందులో 20 మిలియన్‌ల ఫెంటానిల్ డోస్‌లు ఉన్నాయన్నారు. 10 వేల మందిని అరెస్ట్ చేశామని చెప్పారు. అమెరికాకు నిజంగానే ఫెంటానిల్ వినియోగాన్ని అరికట్టాలన్న చిత్తశుద్ధి ఉంటే వారి దేశంలోని వీధుల్లో సైతం అమ్ముతున్న మాదక ద్రవ్యాలను నిరోధించాలని అన్నారు.

చైనా ఆగ్రహం

ట్రంప్ విధించిన సుంకాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన చైనా తాము కూడా ప్రతీకార చర్యలకు దిగుతామని ఆ దేశ ఆర్థిక, వాణిజ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. ఇది కచ్చితంగా ప్రపంచ వాణిజ్య ఒప్పందాలను ఉల్లంఘించడమేనని, తమ హక్కుల రక్షణ, ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఈ సమస్యను వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో) దృష్టికి తీసుకువస్తామని తెలిపింది. అయితే ఈ వాణిజ్య యుద్ధాన్ని ఆపడానికి తామెప్పుడూ సిద్ధమేనని ప్రకటించింది. అమెరికా ఆరోపిస్తున్న విధంగా ఫింటానిల్ డ్రగ్ సంక్షోభం అమెరికాకు సంబంధించినదని, అది ఆ దేశ సమస్యని పేర్కొంది. సుంకాల పేరుతో బెదిరింపులకు పాల్పడే కన్నా అమెరికా తన తప్పుడు విధానాలను సవరించుకోవాలని చైనా హితవు పలికింది.

సుంకాలు తగ్గించిన భారత్

కెనడా, మెక్సికోతో పాటు భారత్ దిగుమతులపై కూడా సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించిన క్రమంలో అమెరికా నుంచి దిగుమతయ్యే హైఎండ్ బైక్‌లు, కార్లు, స్మార్ట్‌ఫోన్ విడి భాగాలపై కస్టమ్స్ డ్యూటీని గణనీయంగా తగ్గిస్తున్నట్టు భారత్ శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రకటించింది. ఈ చర్యతో అమెరికాకు చెందిన హార్లీ-డేవిడ్‌సన్, టెస్లా, ఆపిల్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుంది. బైక్‌లు, ఫోన్లపై 10 నుంచి 40 శాతం, టెస్లా కార్లపై 55 శాతం వరకు కస్టమ్స్ డ్యూటీ తగ్గిస్తున్నట్టు మంత్రి సీతారామన్ తెలిపారు.

# కార్చిచ్చుల సీజన్.. అంతటా టెన్షన్



లాస్‌ఏంజెలెస్‌లో గత కొన్ని వారాలపాటు కార్చిచ్చు చెలరేగి ఇళ్లు, తోటలు, పంటలు సర్వం బూడిద కుప్పలుగా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. ప్రపంచ దేశాలన్నీ ఈ వైపరీత్యానికి ఉలిక్కిపడుతున్న తరుణంలో జమ్మూకశ్మీర్ ప్రాంతంలో కార్చిచ్చు ప్రమాదం ముంచుకువస్తోందని అధికారులు హెచ్చరించడం గమనార్హం. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా అడవిలో కూడా ఈ నెల మొదట్లో కిలోమీటరు పొడవునా మంటలు వ్యాపించి అడవులను దహించి వేశాయి. ఉత్తరాఖండ్‌లో సాధారణంగా ఫిబ్రవరి 15 నుంచి అగ్నిప్రమాదాల సీజన్ ప్రారంభమవుతుంది. కానీ ఈ ఏడాది జనవరిలోనే అగ్నిప్రమాదాల సీజన్ ప్రారంభం కావడం గమనార్హం. ఉత్తరాఖండ్ ప్రభుత్వం కార్చిచ్చును నివారించడానికి ప్రతి ఇంటిని అప్రమత్తం చేయడానికి 5000 మంది వాలంటీర్లను నియమించింది.ఇదిలా ఉండగా అడవుల్లో కార్చిచ్చు వ్యాపించకుండా రెండు అటవీ విభాగాల మధ్య ఫైర్‌లైన్ (అగ్నిరేఖ) లను గీసే విధానం బ్రిటిష్ కాలంలో ప్రారంభమైంది. అంటే రెండు అటవీ డివిజన్ల మధ్య 100 అడుగుల ఫైర్‌లైన్, రేంజ్‌ల మధ్య 50 అడుగుల ఫైర్‌లైన్ నిర్వహిస్తుంటారు. ఈ ఫైర్‌లైన్లలో పెరిగిన చెట్లను చివరిసారిగా 1996లో తొలగించారు. ఇప్పుడు 28 సంవత్సరాల తరువాత మళ్లీ తొలగించడం ప్రారంభించారు. ఈ ఫైర్‌లైన్‌లో పెరిగిన దాదాపు 5 లక్షల చెట్లను నిర్మూలిస్తారు. దీనివల్ల కొంత వరకైనా కార్చిచ్చు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు చెబుతున్నారు. గత సంవత్సరం కార్చిచ్చులకు 12 మంది ప్రాణాలు కోల్పోగా, 1270 వరకు కార్చిచ్చులు సంభవించాయి. ఈమేరకు గత ఐదు ఫైర్ సీజన్లలో భారతదేశంలో 11,09,588 కార్చిచ్చులు సంభవించాయని డేటా చెబుతోంది. పర్యావరణ వ్యవస్థకు, వన్యప్రాణులకు, ప్రజల జీవితాలకు ముప్పుగా కార్చిచ్చులు వ్యాపిస్తుంటాయి.గత అయిదు ఫారెస్ట్ ఫైర్ సీజన్లలో ఒడిశా, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్రలో ఏటా లక్షకు పైగా కార్చిచ్చు ప్రమాదాలు సంభవించాయని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ రాజ్యసభలో వెల్లడించింది. ఈ నాలుగు రాష్ట్రాల్లో మొత్తం 4,73,834 కార్చిచ్చుల ప్రమాదాలు సంభవించాయి. దేశంలోని మొత్తం కార్చిచ్చు ప్రమాదాల్లో పై నాలుగు రాష్ట్రాల ప్రమాదాలు దాదాపు 43 శాతం వరకు ఉంటున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 81,003 కార్చిచ్చులు జరగ్గా, దేశం మొత్తం మీద కార్చిచ్చుల్లో 50 శాతం కార్చిచ్చులు గత ఐదు సీజన్లలో ఈ ఐదు రాష్ట్రాల్లో జరిగాయని తేలింది. ఇవే కాకుండా తెలంగాణ, ఉత్తరాఖండ్, జార?ండ్ రాష్ట్రాల్లో 50,000 కన్నా ఎక్కువ కార్చిచ్చు ప్రమాదాలు జరిగాయని రికార్డు అయ్యాయి. ప్రస్తుత సమీక్ష ప్రకారం దేశంలో మొత్తం అడవులు, చెట్లు 8,27,357 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్నాయి. అంటే దేశంలో 25.17% భౌగోళిక ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి. మొత్తం మడ అడవులు 4992 చదరపు కిలోమీటర్ల పరిధిలో వ్యాపించాయి.భారీ ఎత్తున అడవులు విస్తరించిన రాష్ట్రాల్లో టాప్ మూడింటిలో మధ్యప్రదేశ్ (77,073 చదరపు కిలోమీటర్లు), అరుణాచల్‌ప్రదేశ్ (65,882 చదరపు కిలోమీటర్లు), చత్తీస్‌గఢ్ (55,812 చదరపు కిలోమీటర్లు) ఉన్నాయి. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్టు (ఐఎస్ఎఫ్ఆర్) 2021 ప్రకారం దేశంలోని అడవుల్లో 36 శాతం తరచుగా కార్చిచ్చు ప్రమాదాలు జరగడానికి అనువుగా ఉన్నాయని వెల్లడైంది. ఇందులో 2.81% తీవ్రమైన కార్చిచ్చులు ప్రాంతంగా ఉంటోంది. మరో 7.85 శాతం చాలా ఎక్కువ కార్చిచ్చు కేటగిరి జోన్‌గా ఉంటోంది. దేశంలోని అడవులు ఎదుర్కొంటున్న పెద్ద రిస్కుగా ఈ జోన్‌లోని అడవులు ఉన్నాయి. ప్రజాజీవన ఆధారంగా అడవులు కీలక పాత్ర వహిస్తున్నాయి. దాదాపు 275 మిలియన్ గ్రామీణ ప్రజలు అడవులపై ఆధారపడి బతుకుతున్నారని ఐఎస్ఎఫ్ఆర్ 2023 డేటా వెల్లడించింది. అడవులకు చేరువగా నివసిస్తున్న సమాజాలు అడవుల్లోని కలపేతర ఉత్పతులపై అంటే కాయలు, గింజలు, పుట్టగొడుగులు వంటి ఉత్పత్తులపై, పర్యావరణ సేవలపైన ఆధారపడి బతుకుతున్నాయి. అయితే అటవీ వనరుల నిలువు దోపిడీ, మానవ స్వప్రయోజన అక్రమాలు రానురాను విచ్చలవిడిగా సాగుతుండటంతో అటవీ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది.మధ్య, ఉత్తర, తూర్పు భారత ప్రాంతాల్లో ముఖ్యంగా తునికాకు, ఇప్పపూవుల సేకరణ కార్చిచ్చు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అవుతున్నాయి. తేనె వేటగాళ్లు అడవుల్లో ఎండుగడ్డిని తగులబెట్టడం కూడా కార్చిచ్చుకు దారి తీసిన సంఘటనలు ఉన్నాయి. గోవా, అసోం, మణిపూర్ అడవుల్లో ఈ చర్యల వల్లనే అడవులు అంటుకున్నాయని పోలీసులు తెలుసుకుని కొందరిని అరెస్టు చేశారు. దీనికి తోడు స్థానిక రైతులు తమ సాగులో పంటల మార్పిడి విధానాలు 4.35 మిలియన్ హెక్టార్ల అడవులపై విపరీత ప్రభావం చూపించి కార్చిచ్చులకు దారితీస్తున్నాయి. ఈ కార్చిచ్చులన్నీ సహజమైనవి కావనీ, రైతులు తమ పొలాలన్నీ ఖాళీ చేయడానికి పంటకోతల తరువాత మిగిలిన గడ్డిని, ఇతర వ్యర్థాలను తగులబెడుతున్నారని ఉపగ్రహాల ద్వారా కనుగొన్నట్టు గతంలో ఒడిశా అటవీ మంత్రిత్వశాఖ బయటపెట్టడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. సహజమైన అడవుల పర్యావరణ వ్యవస్థలో, తిరిగి నేలను సాగుకు అనువుగా వెసులుబాటు కల్పించడంలో సేంద్రియ వ్యర్థాలను తొలగించడంలో కార్చిచ్చులు కీలక పాత్ర వహిస్తున్నప్పటికీ, వీటి వ్యతిరేక ప్రభావాలు అడవులకు దక్కవలసిన ప్రయోజనాలను దూరం చేస్తున్నాయి. ఈ పరిణామాలు చివరకు జీవితాలను బలిగొంటున్నాయి. నివాసాలను విధ్వంసం చేస్తున్నాయి. అందుకనే కార్చిచ్చుల నివారణకు ఆయా ప్రభుత్వాలు నిరంతరం అప్రమత్తంగా ఉండక తప్పదు.

## టీడీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోంది

గుంటూరు,టీడీపీ ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. టీడీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని.. పార్టీ ఫిరాయింపులను టీడీపీ నాయకులు ప్రోత్సహిస్తున్నారన్నారని మండిపడ్డారు. గుంటూరులో అంబటి మీడియాతో మాట్లాడారు. 'కేవలం 11 స్థానాలు గెలిచిన కూటమి ఎలా స్థాయి సంగం ఎన్నికల్లో పోటీ చేస్తుంది. ఇప్పటికే నలుగురికి పచ్చ కండువాలు వేసేశారని.. టీడీపీ పెట్టిన క్యాంప్‌లో ఫ్యాన్ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్‌లు ఉన్నారు. మేము కోడి పిల్లలను కాపాడుకున్నట్లు మా కార్పొరేటర్లను కాపాడుకుంటున్నాం. టీడీపీ వాళ్లు మా కార్పొరేటర్లను గద్దలు తన్నుకుపోయినట్టుగా తన్నుకుపోతున్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చేస్తున్న పనులు.. చంద్రబాబు గమనించాలి. పెమ్మసానికి ప్రజాస్వామ్య విలువలు చంద్రబాబు నేర్పించాలి. పెమ్మసాని నిజాయితీగా సంపాదించిన రూ.5 వేల కోట్ల సొమ్ముతో అప్రజాస్వామికంగా కార్పొరేటర్లను కొంటున్నారు.' అని అంబటి ఆరోపించారు. కక్కిన కూడుకు ఆశపడే స్థాయికి టీడీపీ నేతలు దిగజారిపోయారు.

# భారత్‌లోనూ 500 కోట్లతో ఎక్సలెన్స్ సెంటర్

న్యూఢిల్లీ,ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా. ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చి, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్సలెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు. 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

# నయా స్ట్రాటజీ ఫలిస్తుందా?

హైదరాబాద్, పోయిన చోటే వెతుక్కోవాలి.. ఇదీ తెలంగాణ బీజేపీ నేతల నయా స్ట్రాటజీ. గత ఎన్నికల్లో ఊహించని ఫలితాలు రాబట్టుకోలేని కమలనాథులు.. ఎమ్మెల్యే ఎన్నికల్లో విజయం కోసం కొత్త అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారట. విజయమే లక్ష్యంగా పనిచేసేందుకు కొత్త కొత్త ప్రణాళికలతో ముందుకెళున్నారనే టాక్ నడుస్తోంది. ఎన్నికల్లో పర్సన్ టూ పర్సన్.. ఫార్ములా కాషాయ పార్టీకి కలిసొస్తుందా.. లేక బెడిసి కొడుతుందా అనేది ఉత్కంఠగా మారింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు కాషాయ పార్టీ ప్రచారం మొదలు పెట్టింది. ఇప్పటికే అన్ని పార్టీల కంటే ముందు అభ్యర్థులను ప్రకటించిన కమలదళం.. మూడు ఎమ్మెల్సీ స్థానాలనూ కైవసం చేసుకొని సత్తా చాటాలని భావిస్తోందట. అటు ఉపాధ్యాయులను, ఇటు పట్టభద్రులను.. పర్సన్ టు పర్సన్ కలుస్తూ ప్రచారం చేస్తోందట. నేతల సమన్వయం కోసం ఇప్పటికే బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ కమిటీలు వేసిన టీబీజేపీ నేతలు.. ఒక్కో జిల్లాకు కోఆర్డినేటర్లను సైతం నియమించిందట. అంతేకాదు.. ఒక్కో ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురు చొప్పున రాష్ట్రస్థాయి లీడర్లను సమన్వయకర్తలుగా నియమించి.. ర్తి సమన్వయంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు తెలంగాణ బీజేపీ నేతలుకరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికతో పాటు వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎలక్షన్‌లో గెలుపే ధ్యేయంగా కమలదళం ప్లాన్ చేస్తోందట. ఇప్పటికే ఈ ఎన్నికలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన నేతలు సమావేశమయ్యారు. మీటింగ్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్సీ అభ్యర్థులు సహా ముఖ్య నేతలూ హాజరయ్యారు. ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారట. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం.. పీ ధర్మపురి అర్వింద్ నేతృత్వంలో స్టీరింగ్ కమిటీని పార్టీ నియమించింది. కమిటీలో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు , పార్టీ ప్రధాన కార్యదర్శులు కాసం వెంకటేశ్వర్లు, దుగ్యాల ప్రదీప్ కుమార్ ఉన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు.. కమిటీలను వేసి.. నేతలకు పని విభజన చేసేందుకు కాషాయ పార్టీ ప్లాన్ చేస్తోందట. అంతేకాకుండా.. త్వరలోనే అసెంబ్లీ, జిల్లా స్థాయిలో వర్క్ షాప్‌లు నిర్వహించాలని కమలం పార్టీ భావిస్తోంది. ఎలాగైనా గెలిచి తీరాలని.. ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని నేతలు వ్యూహరచన చేస్తున్నారట. స్థానిక సంస్థల్లో గెలుపే.. ర్టీ భవిష్యత్ ను నిర్ణయిస్తుందని, అందుకే ఎవరూ కాంప్రమైజ్ అవ్వొద్దంటూ పార్టీ పెద్దలు..తలకు గట్టిగానే చెప్పినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పదవీకాలం.. మార్చి చివరినాటికి ముగియనుంది. ఆ ఎన్నికలకు.. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి.. ఫలితాలను వెల్లడించనున్నారు. దీంతో కమలం పార్టీ అభ్యర్థులు పూర్తి స్థాయిలో ప్రచారంలో నిమగ్నమయ్యారట. అన్ని పార్టీల కంటే.. ముందే మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన కాషాయదళం.. దూకుడుగా ముందుకు వెళ్తోందట. నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి.. రోత్తమ్ రెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ స్థానానికి మల్క కొమురయ్య, పట్టభద్రుల స్థానాలకు అంజిరెడ్డి ప్రచారం చేస్తున్నారు, నేరుగా పర్సన్ టూ పర్సన్ కలిసి ఓట్లు అడుగుతున్నారు. కచ్చితంగా గెలుస్తామని.. ఉపాధ్యాయులు, పట్టభద్రులు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారనే ధీమాను వ్యక్తం చేస్తున్నారట. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్.. రెండు ఎమ్మెల్సీల పరిధిలో నలుగురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు బీజేపీకి ఉండటంతో.. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో గెలుపు ఖాయమని ధీమాలో పార్టీ వర్గాలున్నాయట. అంతేకాదు.. డి రాకేష్ రెడ్డి లాంటి నేతలు.. త్తర తెలంగాణ బీజేపీకి అడ్డా అని పార్టీ భావిస్తోందట, ఫార్మ్ హౌస్ పార్టీకి, అవినీతి నేతలకూ బుద్ధి చెప్పేలా.. రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెలిచి తీరుతామంటున్నారు కాషాయ నేతలు.సమయం తక్కువగా ఉండటంతో సెగ్మెంట్ల వారీగా పర్సన్ టు పర్సన్ ఓటర్లను కలిసి గ్రౌండ్ స్థాయిలోకి చొచ్చుకుని వెళ్లాలని భావిస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే..

## ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం

హైదరాబాద్,కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా?

# నమ్మకం లేదు దొర.. కేసీఆర్‌ను లెక్క చేయని కేడర్



హైదరాబాద్,మాటల మాంత్రికుడు కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానంటున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయటకొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్‌మెంట్‌పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్‌మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటంతో గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ నేతలు సైతం కేసీఆర్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు.పార్టీ శ్రేణులు ఫాంహౌస్‌కి వెళ్లి కలిసినప్పుడు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం.. ఇక వస్తున్నా కాసుకోండి అంటూ హెచ్చరించడం.. ఆయన మాట్లాడే వీడియోను సదరు నేతలు సోషల్ మీడియాలో విడుదల చేయడం.. ఏడాదికాలంగా పరిపాటై పోయింది. కేసీఆర్ మాత్రం బయటకు వచ్చింది లేదు. తాజాగా.. మరోసారి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి డైలాగ్ వీడియో రిలీజ్ అయింది. ఫిబ్రవరి చివరిలో పెద్ద సభ పెడదాం.. కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నా.. నేను దెబ్బ కొడితే గట్టిగానే కొడతా అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ నెలాఖరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారు.కేసీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలు సంతోషపడుతున్నప్పటికీ.. అదే సమయంలో వారిలో అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయంట. ఏడాది కాలంగా ఇలాంటి విమర్శలే చేస్తూ ప్రజాక్షేత్రానికి దూరమైన కేసీఆర్ ఈ సారైనా ఆయన చెప్పిన విధంగా ఫిబ్రవరి చివరిలో బయటకు వచ్చి బహిరంగ సభలో ప్రసంగిస్తారా అన్న అనుమానం వేధిస్తుందంట. సొంత పార్టీ వారే ఆయనపై అంత అనుమాన పడుతుంటే.. మరోవైపు అధికారపక్షం నుంచి కేసీఆర్ వ్యాఖ్యలపై గట్టి రిటార్ట్‌లే పడుతున్నాయి.కొడితే తాను మామూలుగా కొట్టనన్న KCR వ్యాఖ్యలకు %జవీ% రేవంత్ కౌంటర్ ఇచ్చారు. గట్టిగా కొట్టడం సంగతి అటుంచితే.. ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోమని సీఎం రేవంత్ సలహా ఇచ్చారు. ట్విట్టర్లో లైకులు ఎక్కువగా వచ్చాయని KCR చెప్పుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్ రెడ్డి.అదలా ఉంటే కేసీఆర్ తాజా వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులే విశ్వసించడం లేదంట. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలు.. అంతిమంగా పార్టీ క్యాడర్ ను ఇబ్బందుల్లోకి నెట్టడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నాయి. మరోవైపు.. కేటీఆర్, హరీశ్ రావులు నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నారు. అయినా వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.కేసీఆర్ వైఖరితో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుంది . అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే చిర్రుబుర్రులాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనిఅయిపోయింది.. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

# జనాభా నియంత్రణే దక్షిణాదికి శాపమా?..

హైదరాబాద్, జనాభా నియంత్రణే దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా మారింది. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు అధిక మేలు దక్కుతున్నది. దీంతో కేంద్ర పన్నుల్లో తీవ్ర వ్యత్యాసం కొట్టొచ్చినట్టు కానవస్తున్నది. దక్షిణాది రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా దకడమే లేదు. ఉత్తరాది రాష్ట్రమైన బీహార్ వివిధ పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి ఇస్తున్నదనుకొంటే, దానికి ప్రతిగా కేంద్రం రూ.7.26 తిరిగి చెల్లిస్తున్నది. అదే రూపాయి ఇస్తున్న తెలంగాణకు కేవలం 0.47 పైసలనే కేంద్రం విదిలిస్తున్నది. ఒక తెలంగాణకే కాదు.. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ విషయంలోనూ ఇలాంటి అన్యాయమే జరుగుతున్నది. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటా నిర్దేశించే సమయంలో జనాభాను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. దీంతో జనాభాను నియంత్రిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతున్నదని ఆర్థిక నిపుణులే చెప్తున్నారు.

తెలంగాణకు ఏటా 4,500 కోట్ల నష్టం

14వ ఆర్థిక సంఘం (2015-2020) తెలంగాణకు కేంద్ర పన్ను ఆదాయం విభజనలో 2.437% వాటాను కట్టబెట్టింది. 15వ ఆర్థిక సంఘం (2021-2026) 2011 నాటి జనాభా లెకలను పరిగణనలోకి తీసుకోవడంతో తెలంగాణ వాటా 2.102 శాతానికి తగ్గింది. అంటే కేంద్ర పన్నుల్లో వచ్చే వాటాలో 0.335% కోత పడింది. ఫలితంగా తెలంగాణకు ఏటా రూ.4,500 కోట్ల నష్టం కలుగుతున్నట్టు ఆర్థిక నిపుణులు తేల్చి చెప్తున్నారు. నాలుగేండ్లలో తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ.18,000 కోట్ల జరిగింది. వచ్చే ఏడాది మరో రూ.4,500 కోట్ల నష్టం జరగనున్నది.

నిధుల కేటాయింపులు ఇలా..

రాష్ట్రాల నుంచి సీజీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో కేంద్రానికి నిధులు వెళ్తాయి. ఈ నిధుల్లో నుంచి కేంద్రం రాష్ట్రాలకు వాటా పంచుతుంది. ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను పంచుకుంటాయి. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం సిఫారసులు (2021-2026) అమలులో ఉన్నాయి. 14వ ఆర్థిక సంఘం ఉన్నంతవరకు కేంద్ర పన్నుల్లో 42% వాటా రాష్ట్రాలకు పంపిణీ అయ్యేది. 15వ కమిషన్ సిఫారసుల్లో ఈ వాటాను 41



శాతానికి తగ్గించారు.

అత్యల్ప తలసరి ఆదాయ రాష్ట్రాలకు 60%

70వ దశకం మధ్యలో జనాభా నియంత్రణ చర్యలను కేంద్రం తీవ్రతరం చేసింది. జననాలను నియంత్రించే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలను ప్రకటించింది. దాంతో దక్షిణాదిన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు జనాభా నియంత్రణ చేపట్టాయి. కానీ, ఉత్తరాది రాష్ట్రాల్లో అలా జరగలేదు. ఉత్తరాదిన జన విస్ఫోటనం పెరిగింది. పరిశ్రమల స్థాపన, ఉద్యోగావకాశాలు తదితర అభివృద్ధి పనులు దక్షిణాదిన ఊపందుకొని ప్రజల తలసరి ఆదాయం పెరిగితే, ప్రభుత్వాల వైఫల్యం కారణంగా యూపీ, బీహార్ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో అలా జరుగలేదు.జనాభాలో 19% వాటా కూడా లేని దక్షిణాది రాష్ట్రాలు.. ప్రస్తుతం జీడీపీలో 32% వాటాను కలిగి ఉన్నాయి. 1976 తర్వాత ఏర్పాటైన ఫైనాన్స్ కమిషన్లు (10వ ఫైనాన్స్ కమిషన్ నుంచి) 1971 జనాభా లెకలను ప్రాతిపదికగా తీసుకొన్నాయి. దాంతో కేంద్ర రాబడి వాటాల్లో దక్షిణాదికి కొంత మేర న్యాయం జరిగింది. 15వ ఆర్థిక సంఘం 2011 నాటి జనాభా లెకలను పరిగణనలోకి తీసుకున్నది. అత్యల్ప తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రాలకు 60% మేర ప్రాధాన్యం ఇచ్చారు. దాంతో జనాభా నియంత్రణ పాటించి, పౌరుల తలసరి ఆదాయాన్ని పెంచిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో వాటాల్లో అన్యాయం జరుగుతున్నది.

# గులాబీ తోటలో బావా మరుదుల పోటాపోటీ ?

హైదరాబాద్,బీఆర్ఎస్ పార్టీకి అధినేత కేసీఆర్. ఆయన ఆ పార్టీకి కర్త కర్మ క్రియగా ఉంటారు. అయితే ఈ నెలలో వచ్చే పుట్టిన రోజుతో కేసీఅర్ వయసు 71 నిండి 72కి చేరుకుంటుంది. మరో వైపు చూస్తే తెలంగాణాలో అసెంబ్లీ ఎన్నికలు 2028 డిసెంబర్ లో జరుగుతాయి అంటే మరో నాలుగేళ్ళ కాలం అన్న మాట. అప్పటికి కేసీఅర్ వయసు 75 దాటుతుంది.మరో వైపు కేసీఅర్ వారసులను ఆ ఎన్నికలకు ముందే నిర్ణయిస్తారా అన్నది కూడా చర్చగా ఉంది. బీఆర్ఎస్ పార్టీ తీరుని గమనించిన వారికి ఎవరికైనా కేటీఆర్ ఆయన రాజకీయ వారసుడు అనిపిస్తుంది. ఎందుకంటే వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ఉన్నారు. అలాగే ఆయనే అన్ని విషయాలూ చూసుకుంటున్నారు.మరో వైపు పార్టీ పుట్టిన దగ్గర నుంచి మేనమామ వెంట నడిచిన వారు హరీష్ రావు. ఆయన కూడా బీఆర్ఎస్ కి పునాది లాంటి వారు ఒక విధంగా పార్టీలో కేటీఆర్ కంటే సీనియర్. రూరల్ బేస్ లో పట్టు ఉన్నావారు అని చెబుతారు. ఇలా ఇద్దరూ సమ ఉజ్జీలే. ఇద్దరూ కేసీఆర్ కి రెండు వైపులా ఉన్న వారే. మరి కేసీఆర్ ఓటు ఎవరికి అన్నది ఈ రోజుకు అయితే తెలియదు. ఎంతైనా పుత్ర ప్రేమ ఉంటుంది కాబట్టి కేటీఆర్ వైపు మొగ్గు చూపుతారా అన్న చర్చ కూడా ఉంది.ఇవన్నీ పక్కన పెడితే బీఆర్ ఎస్ లో తాజాగా ఈ ఇద్దరి మధ్య పోటా పోటీ వాతావరణం కనిపిస్తోంది అని అంటున్నారు. ఇద్దరు నేతలూ ఒకరి మీద ఒకరు పై చేయి సాధించాలని అలా పార్టీ మీద పట్టుని పెంచుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు. దానికి ఎన్నో ఉదాహరణలను ఉదంతాలను కూడా చెబుతున్నారు.ఇటీవల పదవీకాలం ముగిసిన మున్సిపల్ ఛైర్మన్లు వైఎస్ ఛైర్మన్లను బీఆర్ఎస్ అధినాయకత్వం సత్కరించింది. ఈ కర్యక్రమానికి కేటీఆర్ హరీష్ రావు ఇద్దరూ వస్తారని అనుకున్నా చివరికి కేటీఅర్ ఒక్కరే వచ్చారు అని అంటున్నారు. అంతే కాదు తెలంగాణా రాష్ట్రంలో పలు చోట్ల అంబేద్కర్ విగ్రహాలను కూడా ఈ ఇద్దరు నేతలూ పోటా పోటీగా ఆవిష్కరించడమూ గులాబీ పార్టీలో



చర్చనీయాంశం అవుతోంది.ఈ విధంగా బావా బావమరిదుల మధ్య ఏదో పోటీ ఉందని అది ఆధిపత్య పోరుకు దారి తీస్తోందని పార్టీ వర్గాలు అంటున్నాయి. పార్టీ అధికారంలో ఉన్నపుడు ఈ ఇద్దరు నేతలూ ఐక్యంగా కనిపించినా ఇపుడు ఈ విధంగా వేరు పడి పోటీ పడి కార్యక్రమాలను నిర్వహించడం మంచిది కాదని అంటున్నారు.ఎన్నడూ లేనంతగా గడ్డు పరిస్థితిని బీఆర్ఎస్ ఎదుర్కొంటోందని కూడా గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ కి బలమైన నాయకుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అలాగే బీజేపీ కూడా తెలంగాణాలో పట్టు సాధించాలని చూస్తోందని అంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ ఎస్ ని ఒక గాటికి త్రాటికి తీసుకుని వచ్చేందుకు అంతా కలసి కృషి చేయాల్సిన వేళ అగ్ర నేతలుగా ఉన్న వారే తలో దారీ పడితే ఎలా అన్నది కూడా చర్చగా ఉంది.ఇంకో వైపు కేసీఅర్ కూడా పార్టీలో పరిణామాల పట్ల నిశిత పరిశీలన చేయాలని ఆయన అందరినీ ముందుకు నడిపించాలని అంటున్నారు .లేకపోతే వర్గ పోరు ముదిగి క్యాడర్ లో అయోమయం ఏర్పడి గులాబీ పార్టీయే చివరికి నష్టపోతుందని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# పెద్దిరెడ్డి తో మొదలెట్టి జగన్ దాకా !



అమరావతి,జనసేన వ్యూహాత్మకంగానే వైసీపీ సీనియర్ నేత మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నియోజకవర్గం పుంగనూరులో మీటింగ్ పెట్టింది. జనంలోకి జనసేన పేరుతో నిర్వహించిన ఈ మీటింగులో మెగా బ్రదర్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు వైసీపీని టోటల్ గా టార్గెట్ చేసారు. పెద్దిరెడ్డి తో మొదలెట్టి జగన్ దాకా అందరిపైనా విమర్శనాస్త్రాలు సంధించారు.మాకు వైఎస్సార్ తోనే భయం లేదు ఈ పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి మరో పిచ్చి రెడ్డి అంటే లెక్కనా అని నాగబాబు హాట్ కామెంట్స్ చేశారు. తాను ఎన్నికల సమయంలో రాయలసీమలో పెద్దగా పర్యటించలేదని దానికి కారణం పవన్ కళ్యాణ్ పోటీ చేసిన పిఠాపురం నియోజకవర్గంలోనే పూర్తి సమయం వెచ్చించడం వల్లనే అన్నారు.అయితే పెద్దిరెడ్డి అంటే భయం అని ఎవరూ అనుకోవద్దని ఆయన పాపాల చిట్టా తీయడానికే పుంగనూరు వచ్చామని నాగబాబు అనడం విశేషం. పెద్దిరెడ్డి పెద్ద ఎత్తున భూములు కబ్జా చేశారని అటవీ శాఖ మంత్రిగా ఉంటూ ఆ సంపదను దోచుకున్న అడవి దొంగ అని సెన్సేషనల్ కామెంట్స్ నాగబాబు చేశారు.పెద్దిరెడ్డి అసెంబ్లీకే రారు ఆయనకు ఎందుకు ఎమ్మెల్యే సీటు అని ప్రశ్నించారు. వైసీపీకి చెందిన 11 మంది జగన్ తో సహా అసెంబ్లీకి రావడం లేదని అన్నారు. వైసీపీ నేతలకు అసెంబ్లీకి వచ్చేందుకే భయం పుట్టుకుని వస్తోందని అన్నారు.భూములను దోచుకున్న పెద్దిరెడ్డి ఆ భాగోతాలు బయటపడకుండా మదనపల్లెలో ఫైల్స్ ని తగులబెట్టించారు అని ఆయన విమర్శించారు. ఇలా తగలబడిన ఫైళ్ళలో చాల అవరకూ 22ఏ కింద ఉన్న ప్రభుత్వ భూములే అని సీబీఐ అధికారులు చెప్పారని అన్నారు. పెద్దిరెడ్డి భూ భాగోతాలన్నింటినీ వెలికి తీస్తామని నాగబాబు స్పష్టం చేశారు.గడచిన ఎనిమిది నెలలలో కూటమి ప్రభుత్వం ఎన్నో హామీలను నెరవేర్చిందని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తోదని అన్నారు. వాటిని చూడలేని వైసీపీ నేతలే విమర్శలు చేస్తున్నారని అన్నారు.ఇదిలా ఉంటే రాయలసీమను జనసేన టార్గెట్ చేసిందా అన్న చర్చ సాగుతోంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బిగ్ షాట్ గా వైసీపీలో ఉన్నారు. దాంతో ఆయననే ముందుగా కార్నర్ చేయడం ద్వారా వైసీపీ ముందర కాళ్ళకు బంధం వేయాలాని డిసైడ్ అయినట్లుగా ఉందని అంటున్నారు. వైసీపీకి బలం ఉన్న చోటనే దెబ్బ తీయాలన్నదే కూటమి నేతల వ్యూహంగా ఉంది అని అంటున్నారు.ఇక కోస్తా జిల్లాలలో బలాన్ని జనసేన టీడీపీ పంచుకుంటునాయి. దాంతో జనసేన విస్తరించేందుకు సరైన రీజియన్ గా రాయలసీమను ఎంపిక చేసుకుందని అంటున్నారు. అందుకే జనంలోకి జనసేన కార్యక్రమం ద్వారా నాగబాబుని రంగంలోకి దింపారని చెబుతున్నారు. భవిష్యత్తులో ఈ తరహా సభలు సమావేశాలు చాలా జరుగుతాయని అంటున్నారు. మరి వైసీపీ దీనిని ఎలా ఎదుర్కొంటుంది ఏ విధంగా బదులిస్తుంది అన్నది చూడాల్సి ఉంది.

# తెలంగాణా పట్ల వివక్ష..కమలానికి మంచిదేనా ?



హైదరాబాద్,ఈసారి రాజకీయ బలం దక్షిణాదినే పెంచుకోవాలని బీజేపీ వ్యూహంగా ఉంది అన్నది తెలిసిందే. ఉత్తరాదిన బెజేపీ బలం సంతృప్త స్థాయిని దాటేసింది. అక్కడ పీక్స్ లో బీజేపీ గ్రాఫ్ పెంచుకుంది. ఇక దాని నుంచి క్షీణత కూడా 2024 ఎన్నికల్లో మొదలైంది. అందుకే మూడవసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి సరిపడా సీట్లు దక్కలేదు. ఆ సమయంలో దక్షిణాది మాత్రమే ఆదుకుంది.తెలంగాణాలో ఏకంగా సగానికి సగం ఎనిమిది ఎంపీ సీట్లను బీజేపీ గెలుచుకుంది. ఏపీలో మూడు ఎంపీ సీట్లు కలిపితే పదకొండు నంబర్ గా మారి కేంద్రంలో బీజేపీ అధికారానికి బాగా కొమ్ము కాశాయి. అలాంటిది ఏపీ విషయంలో ఎంతో కొంత విదిలిస్తున్నా తెలంగాణాకు వచ్చేసరికి కేంద్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తోందని అంటున్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ ఇదే అంశం మీద బీజేపీని టార్గెట్ చేస్తున్నాయి.తెలంగాణాకు ఐఐఎం అన్నది లేదు, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలన్న ఊసే లేదు, హైదరాబాద్ లో మెట్రో రైలు విస్తరణ గురించిన మాట కూడా లేదు అని అంటున్నారు. అలాగే, తెలంగాణా రాష్ట్రానికి సంబంధించి ఒక్క పథకం కానీ ప్రాజెక్ట్ కానీ ప్రకటించకపోవడమేంటి అన్న చర్చ సాగుతోంది.ఒక కేబినెట్ మంత్రి ఒక సహాయ మంత్రి తెలంగాణా నుంచి కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇపుడు ఆ ఇద్దరు కేంద్ర మంత్రులూ విపక్షాలకు టార్గెట్ అవుతున్నారు. ఎనిమిది మంది ఎంపీలు ఉండి ఏమి సాధించారు అని ప్రత్యర్థి పార్టీలు బీజేపీని ఘాటుగా విమర్శిస్తున్నాయి. ఇంకో వైపు చూస్తే బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఈ వివక్ష ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వాల మీద చూపిస్తోంది అని కూడా అంటున్నారు.ఇది బీజేపీకి తగదని కూడా అంటున్నారు బీజేపీ తెలంగాణాలో అధికారంలోకి రావాలని అనుకున్నా తమకు మొత్తం 17 ఎంపీ సీట్లలో సగం ఇచ్చారని ప్రజల పట్ల అభిమానం ఉన్నా ఈ విధంగా చేయదని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ ఉంటే ఉండొచ్చు కానీ అక్కడ నాలుగు కోట్ల మంది ప్రజలు ఉన్నారని ఎందుకు గుర్తు చేసుకోరని కూడా ప్రశ్నలు వస్తున్నాయి.కేంద్రం పెద్దన్నగా ఉండి అన్ని రాష్ట్రాలకు సరిసమానంగా అభివృద్ధికి సరిపడా నిధులు సమకూర్చాల్సి ఉంటుందని అంటున్నారు. అలాంటిది ఒకరి పట్ల అభిమానం మరొకరి పట్ల వివక్ష చూపించడం తగదు కాక తగదని అంటున్నారు. ఈ విధంగా అయితే తెలంగాణా లో కమల రాజకీయానికే ఇబ్బంది అవుతుదని అంటున్నారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ప్రజలు గెలిపించడానికి కారణం కేంద్రంలో మరోసారి బీజేపీ వస్తే అభివృద్ధి తన రాష్ట్రానికి జరుగుతుందనే అని అంటున్నారు.తొలి ఏడాదే ఆ నమ్మకాన్ని వమ్ము చేసేలా కేంద్ర బడ్జెట్ ని చూస్తే అర్థం అవుతోందని అంటున్నారు. ఇక కేంద్ర బడ్జెట్ లో తెలంగాణాకు జరిగిన అన్యాయం పట్ల నిరసనగా కాంగ్రెస్ ఆందోళనా కార్యక్రమాలను చేపడుతోంది. తమతో కలసి రావాలని కేంద్రాన్ని అంతా నిలదీద్దామని బీఆర్ఎస్ ని కూడా పిలుస్తోంది. మొత్తానికి బీజేపీ కార్నర్ అవుతోంది. చూడాలి ఈ రాజకీయం ఎటు దారి తీస్తుందో.

# వైఎస్ వారసత్వంలో బలాబలాలు మారుతాయా?

అమరావతి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది.. జగన్మోహన్ రెడ్డి రెక్కల కష్టం, ఆయన సొంత ఆస్తి కావొచ్చు. కానీ, ఆ పార్టీ నిర్మాణం ఇప్పుడున్న స్థాయికి ఎదగడంలో.. ఆయనతో పాటు కష్టించిన తమ శక్తియుక్తులను తెలివితేటలను పెట్టుబడిగా పెట్టిన దగ్గరివాళ్లు ఎందరో ఉంటారు. వారందరి కష్టాన్ని విస్మరించడం సాధ్యం కాదు. అలాంటి కీలక పార్టీ నాయకుల్లో ఒకరైన వేణుంబాక విజయసాయిరెడ్డి ఇప్పుడు జగన్ వెంట లేరు!పార్టీకి, రాజ్యసభ పదవికి రాజీనామా మాత్రమే కాదని.. ఏకంగా రాజకీయాలకే గుడ్ బై చెప్పేస్తున్నానని ఆయన ప్రకటించారు. రోజులు కూడా గడవలేదు. ఈలోగా ఆయన వైఎస్ షర్మిల శిబిరంలో ప్రత్యక్షం అయ్యారు. ఆమె ఇంటికి వెళ్లి కలిసి మూడుగంటలకు పైగా రాజకీయ చర్చలు సాగించారు. విందుభోజనం కూడా ఆరగించారు. ఏపీ రాజకీయాల్లో ఏం జరుగుతోంది? విజయసాయిరెడ్డి - షర్మిల భేటీ.. వైఎస్ వారసుల బలాబలాల్లో మార్పులకు సంకేతంగా నిలవబోతున్నదా? అనే ఆలోచన ఇప్పుడు ప్రజల్లో సాగుతోంది.విజయసాయిరెడ్డి.. వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుల్లో ఒకరు. రాజీనామా సందర్భంగా.. వైఎస్ కుటుంబంతో మూడు తరాలుగా సన్నిహితంగా మెలగుతున్నానని ఆయనే చెప్పుకున్నారు. జగన్ తో విభేదించిన, వేరుపడిన తర్వాత వైఎస్ విజయమ్మ, షర్మిల లతో ఆయన సంబంధ బాంధవ్యాలు తగ్గించారు గానీ.. వారందరితోనూ సాన్నిహిత్యం ఉన్న వ్యక్తే.అయితే, ఇటీవలి పరిణామాల్లో ఆస్తుల గురించి జగన్- షర్మిల తగాదా పడుతూ.. పరస్పర విమర్శలు చేసుకుంటున్న తరుణంలో.. షర్మిలను విమర్శించడానికి ఆయన జగన్ కు అనుకూలంగా మాట్లాడారు. అందువల్ల షర్మిల.. 'విజయసాయి అబద్ధాలు చెబుతున్నారంటూ' ఆవేదన చెందం కూడా జరిగింది. విజయసాయి రాజీనామా తర్వాత.. వివేకా హత్య గురించి కూడా కొన్ని కొత్త సందేహాలు రేకెత్తించే వ్యాఖ్యలు చేశారు. వాటిని పట్టుకుని.. ఆయన ఇప్పటికైనా నిజాలు చెప్పాలంటూ షర్మిల డిమాండ్ చేశారు.ఇన్ని పరిణామాల నేపథ్యంలో విజయసాయి షర్మిల ఇంటికి వెళ్లి భేటీ కావడం చాలా చర్చలకు దారితీస్తోంది. ఆయన షర్మిలకు అనుకూలంగా తెరవెనుక మంత్రాంగం నడపడానికి సహకరించబోతున్నారా? వివేకా హత్య కేసులో అవినాష్ కు శిక్ష పడడానికి షర్మిల శతథా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో విజయసాయి సహకారం అందిస్తారా?ఆయన షర్మిల శిబిరంలో ఉండి, అక్కడ కీలకంగా వ్యవహరిస్తే..



దాని ప్రభావం జగన్మోహన్ రెడ్డి పార్టీ మీద పడుతుందా? వైఎస్ రాజశేఖర రెడ్డి వారసులు అయిన కొడుకు- కూతురు రాజకీయ ఆధిపత్యం కోసం సాగించే పోరాటంలో.. ఇప్పటిదాకా ఏకపక్షంగా ఉన్న ఫలితం ఇప్పుడు మారుతుందా? అన్నాచెల్లెళ్ల రాజకీయ బలాబలాలు కొంత మారుతాయా? అనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి.

## ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఏ.బీ.

అమరావతి, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏ.బీ. వెంకటేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ శనివారం జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం.. ఏబీ వెంకటేశ్వరరావుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడింది. అందులో భాగంగా ఆయనను రెండుసార్లు సస్పెండ్ చేసింది. ఒకసారి ఆయన న్యాయస్థానంకు వెళ్లి.. ఊరట పొందారు. మరో సారి సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్లి ఊరట పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు రిటైర్మంట్ సమయంలో ఆయనకు పోస్టింగ్ సైతం ఇవ్వలేదు. దీంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ క్రమంలో రిటైర్మంట్ అయ్యే ఒక్క రోజు ముందు ఆయన పోస్టింగ్ పొందారు. ఆ మరునాడు ఆయన రిటైర్ అయ్యారు. అయితే సస్పెన్షన్ సమయంలో రావాల్సిన బకాయిలను సైతం ఏబీ వెంకటేశ్వరరావుకు విడుదల

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com